# దక్షిణ భూ కైలాసం శ్రీ బాలప్పకోన

**రాయలసీమ రత్నగర్భంలో ఉన్న గొప్ప పుణ్యక్షేత్రాలలో బాలమల్లేశ్వర క్షేత్రము ( బాలప్పకోన ) ఒకటి. ఇది కడప జిల్లాలోని కొండాపురం మండలం తాళ్ళప్రొద్దుటూరు గ్రామానికి ఉత్తరదిశ మూడుమైళ్ళ దూరంలో ఉంది. ఈ పవిత్ర క్షేత్రము చాలా ప్రసిద్ధి చెంది మునీశ్వరులకు నివాసమై విరాజిల్లుతోంది. దీనిని దక్షిణ భూకైలాస్ అని కూడా పిలుస్తుంటారు. ఈ క్షేత్రంలో విశాలమైన పడవ ఆకారం, దాని భూ భాగమున ఒక గుహ ఉన్నాయి. పడవపై భాగం నుండి మర్రి ఊడల వెంబడి మంచినీరు గలగలమని ప్రవహిస్తోంది. లోయకు రెండువైపుల ప్రకృతి సౌందర్యం రమణీయంగా కనబడుతోంది.**

పూర్వం కైలాసంలో గంగా, గౌరి, శంకరుడు మానసోల్లాముగా నృత్య గీతాలతో ఆనంద డోళికల్లో ఓలలాడుతున్న సమయంలో ఆ సరసం విరసంగా మారి కొంతసేపటికి గంగ నృత్యము చేయలేక కింద పడిపోవడంతో గౌరి, శంకరులు ఆ నృత్యము పూర్తి చేశారు. గంగ ఓడిపోవటంతో నేనే గెలిచితిని అంటూ గౌరి గంగను చూసి నవ్వుచూ వేలాకోలంలో అవమానం చేయగా భవాని కోపంతో ఆ అవమానాన్ని భరించలేక గౌరిని తూలనాడి ఏ రోజుకైన నీవు నన్ను ఆశ్రయించక తప్పదు అటు గంగ కైలాసం నుండి భూలోకానికి కొండకోన పడవ కింద గుహలో జల రూపంగా మారిపోయిందని చెబుతారు. భవాన్ని కోపంతో వెళ్లిన తరువాత గౌరీ, శంకరులు చాలా బాధపడ్డారు. శివుడు తన దృష్టితో గంగ జల రూపంగా మారినట్లు గ్రహించి భద్రుని పిలచి కొండకోన పడవ గుహల్లో జల రూపంగా మారినట్లు గ్రహించి భద్రుని పిలచి కొండకోన పడవ గుహల్లో జల రూపంగా ఉన్న మీ పిన్నతల్లిని తీసుకురమ్మని చెప్పగా భద్రుడు భూ లోకమునకు వచ్చి గంగను చేరి అమ్మ అని పిలవడంతో భవాని ప్రత్యక్షమైంది. భద్రుని రాక గురించి భవాన్ని ప్రశ్నించగా తన రాక గురించి భద్రుడు చెప్పాడు. నా సవతి వల్ల జరిగిన అవమానము భరించ లేని తాను కైలాసానికి రావడం అసంభవమని ఆనాడు ముక్కోటి దేవతలు ప్రార్థించగా వచ్చాను తప్ప గౌరి వలె ఎప్పుడు భర్త కావాలని తపస్సు చేయలేదని ఆ దుర్గతి నాకు పట్టలేదని గంగ చెప్పింది. దీంతో భద్రుడు కోపంతో గంగాభవానిని ఎత్తుకొని పోవలెనని పట్టుకొనుటకు ప్రయత్నించుచుండగా భవాని కోపంతో కన్నుమిన్ను కాన రాక నన్ను బలాత్కరించెదవా, తల్లినని కూడా గ్రహించక సాహసించెదవా అంటూ మానవమహర్శిగా అవతరించి బాలప్ప అనే పేరుతో నా ఎదుటనే నానా హింసలకు గురికమ్మని శపించింది. వెంటనే భద్రుడు గంగా పాదాలపై

పడి కైలాసమునకు నిన్ను తీసుకొని పోవలెనన్న ఉద్ధేశంతో ప్రయత్నించితిని తప్ప మరొక ఉద్దేశంతో కాదని తనకు శాప విముక్తిని కలుగజేయమని కోరగా నిన్ను పంపిన నీ స్వామియే నీకు శాపవిమోచనం కలుగజేస్తాడని అంతవరకు స్వామి కొరకు తపుస్సు చేయమనమి చెప్పి భవాని జల రూపంగా మారింది. భద్రుడు వెళ్ళి గంగను తీసుకురమ్మనమి నందిని పంపగా నంది భూలోకమునకు వచ్చి అంబా అని అరవడంతో భవాని ప్రత్యక్షమైంది. కైలాసమునకు రమ్మని నంది కోరడంతో తనపై ఆశ వదులుకొమ్మని తన కోసం రాయబారం పంపవద్దని గంగ చెప్పింది. నంది తన కొమ్ముమలతో పొడిచి గంగను తీసుకొనిపోవుటకు ప్రయత్నించగా భవాని కోపంతో ఈ ప్రాంతం రైతుల భూములు దున్నుతూ వారి చర్నాకోల దెబ్బలకు గరికమ్మని శపించింది. నంది తనను క్షమించమనమి కోరగా నిన్ను పంపిన స్వామియే శాప వియుక్తి కలుగజేస్తాడని చెప్పింది. నందికి దైవ స్వరూపం పోయి పశు స్వరూపం రావడంతో భూస్వాముల వద్దకు వెళ్లి పొలం దున్నుదూ బాధలు పడుతుండేది. వెండికొండ మీద ఉన్న శివుడు ఆవేదనతో ఆలోచిస్తూ కుమారునిపై ప్రేమతోనైనా గంగ కదలి వస్తుందని గణేష్ను భూలోకానికి పంపాడు. గణేష్ భూలోకానికి వచ్చి కొండకోన పడవ కింద తిరుగుతూ తన తల్లిని పిలువగా తనయుని మృదు మధురమైన పలుకులు విని భవాని అమితోత్సాహముమతో కుమారుని దగ్గరకు వచ్చి కౌగిలించుకుకొని వడిలోకి చేర్చుకొనెను. కుమారుడు కూడా తన తల్లియౌన గంగను కైలాసముమనకు కోరగా తాను కైలాసంలో మీ తల్లి అవమానించబడ్డానని ఇది భరించలేకనే భూ లోకానికి వచ్చానని తిరిగి ఏముఖంతో కైలాసానికి వస్తానని మీ తండ్రికి నేనే అవసరమైతే వారే వచ్చి పిలిచిన్నట్లైతే కైలాసానికి వస్తానని మీ తండ్రి ఇక్కడికి రానియెడల ముక్కోటి దేవతలు తరలివచ్చిన నన్ను కదలించలేరని ఇదే నా నిర్ణయం అని గంగ కుమమారునితో చెప్పగా కైలాసమమునకు వెళ్లి జరిగిన విషయాన్ని తండ్రికి వివరించాడు. ఇదిలా వుండగా భవాని కోపాగ్నికి గురై శపించబడిన భద్రుడు మహర్షిగా కొనసాగుతూ శిష్యులను ఏర్పరచుకొని ప్రతి ఏడాది కార్తీక మాసంలో గైరీశంకరులను ప్రతిష్టించుకొని పూజలు జరుపుచుండెను. ఒకరోజు శిష్యులు ఆకలికి తాళ లేక సమీపంలోని కొప్పెర్ల గ్రామమంలో ప్రవేశించి పొలాల్లో పండిన పంటను తినుటకు వెళ్లి పంటను నాశనము చేయగా కోపోద్రిక్తులు అయిన రైతులు వారిని చంపివేశారు. అదే దారిలో వెళ్తున్న మహర్షిని తీవ్రంగా గాయపరచి చంపేందుకు ప్రయత్నిస్తుండగా మహర్షి కొప్పెర్ల గ్రామ ప్రజలందరిని రక్తం కక్కి మరణించినట్లు శపించెను. దీంతో కొప్పెర్ల గ్రామమంతా శవాలు కుప్పలు కుప్పలుగా పడి నేలమట్టమమైంది. ఈనాటికి అక్కడ కొన్ని శిధిలమైన గుర్తులు కనిపాస్తాయి. తరువాత భద్రుడు శివున్ని ప్రార్థించగా శివుడు జంగమయ్య వేశంలో

పార్వతీ దేవితో భూలోకానికి వచ్చి భక్తునికి నీళ్ళు తాగించి మరమల మహామర్షిగా కోనకు చేర్చారు. తరువాత పార్వతి కోరిక మేరకు శివుడు కోనలో పడవ చుట్టూ ప్రకృతి సౌందర్యంగా ఉండటమేగాక ఆకలిదప్పులను తీర్చుటకు శీతాఫలాలు, మేడి, రేగు ఫలాలను సృష్టించెను. మహర్షి రూపంలో ఉన్న భద్రుని భక్తిని పరీక్షించుటకు పార్వతీ పరమమేశ్వరులు పది తలలు గల ఆకారంలో ఉన్న పాయును పడవ అంతా ఆక్రమమించి విష వాయువును ప్రయోగిస్తూ భద్రుని మింగునట్లు చేశారు. భద్రుడు పాము ఆకారానికి భయపడక ధైర్యంతో చేసిన శివనామస్మరన దాటికి సర్పం మమాయమమైంది. తరువాత జంగమయ్య వేషం తొలగించి శాపగ్రస్తుడైన బాలప్ప మహర్షికి వియుక్తిని కలిగించారు. అప్పటి నుండి ఈ కోనను బాలప్ప కోనగా పిలుస్తున్నారు. తరువాత శాపవిముక్తి పొందిన భద్రుడు వెళ్లిపోగా అతనికి భద్రుని జ్ఞాపకార్థం ఒక శిలను, నంది జ్ఞాపకార్థం నంది రూంలో ఒక శిలను అక్కడ సృష్టించారు. తరువాత గంగా, భవాని కొరకు గుహలోకి ప్రవేశించి శివుడు భవానిని పిలువగా పలుకలేదు. పార్వతి పిలుపుతో బయటికి వచ్చిన గంగా అక్కను కౌగలించుకొని మనమ యెడబాటు వలన భూలోక ప్రజలకు ఇక్కడ శాశ్వితంగా ఆరాధ్య దైవమములుగా మమిగిలాయన్నారు. నా నాటిలో స్నానం చేసినట్లైతే స్త్రీ, శివ హత్య, గోహత్య తదితర మహామాపాతక కర్మమలు తొలగి సుఖఃశాంతులతో వర్ధిల్లుదురని గంగా ఆశీర్వదించింది. తరువాత శివుడు తన ఇద్దరి భార్యలతో నంది వాహనంపై కైలాసం వెళ్ళాడు. గంగ, భవాని ఇక్కడ నివాసం చేసిన కారణంగా ఆ కోనను దక్షిణ భూకైలాస్ అని పిలుస్తుంటారు.

**గమనిక :- ప్రతి కార్తీక మాసంలో లాస్టు వారం మిట్టా వంశీయులచే అన్నదానము జరుపబడును.**